DD9 వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం 03-04-2026

## ఉపకరణాల పంపిణీ కార్యక్రమం..

- ఎమ్మెల్యే పాయం చేతుల మీదుగా దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ..
- దివ్యాంగుల జీవితాలను సులభతరం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్న పాయం.



7



# పర్యావరణాన్ని కాపాడితెనె అందరికి మంచిది..!

- మనభవిష్యత్ నాశనం ప్లాస్టిక్ తొనె...
- ఇస్తారాకుల్లో భోజనం ఎంత ఆరోగ్యమొ..
- గుడ్డసంచులను వాడితె అన్ని
- విధాలుగా మంచిది..
- తాడ్వాయి కామారం సమ్మక్క
- సారలమ్మ మహిళగ్రూప్ రూపకల్పన..
- ప్రపంచ పర్యావరణ సంస్థ ములుగు జిల్లా అద్యక్షుడు
- బొల్లునాగేంద్రకుమార్ ప్రొత్సాహం..
- ప్లాస్టిక్ కవర్లునిషేదించి,గుడ్డ సంచులనె వాడాలె,,,
- పర్యావరణ జిల్లా ప్రసిడెంట్ ప్రోత్సహన్ని, మహిళలను అభినందించె...

8

పర్యావరణాన్ని కాపాడితెనె అందరిభవిషత్తుకు మంచిదని అందరుకోరుకుంటున్నారు, కాని ఆసూచనలు అందరుకి మంచిదని గ్రహించక మనభవి ష్యత్తును నాశనం చేసెప్లాస్టిక్ కవర్లను వాడుతున్నాము ప్రపంపపర్యావరణ సంస్థ ములుగుజిల్లా అద్యక్షులు బొల్లె నాగేంద్రరావు సూచించా రు తాడ్వాయికి పక్కనెగల కామారం గ్రామాన్నిసందర్సించారు, ఇక్కడ కొంతకాలంగా సమ్మక్క-సారలమ్మ మహిళా గ్రూప్ నడుస్తుంది విస్తారా కులను తయారుచేస్తున్నారు అడవిలొ వీరివిగా లభించె మొదుగ ఆకులనుతీసుకొచ్చి వాటిని విస్తారాకులుగా రూపొందిస్తు వివిదగ్రామా లలోని దుకానాదారులకు పంపిణి చేస్తున్నారు ఈగ్రామం లొ పనిచేస్తున్న మహిళా గ్రూప్ నుసందర్సించి వీటిత యరి,,వినియొగంపై విషయలను అడిగితెల్సుకున్నారు మహిళలకు ఉపాదిలేక ఇబ్బందులు పడుతున్నాం

ఏటూరునాగారం క్రైం డిడి 9 వార్త ఏప్రిల్ 02

## ఇల్లు ఎవరికో.. న్యాయం ఎవరికో ..?

- గ్రామ సభలో ఇందిరమ్మ ఇళ్లపై గ్రామస్తుల గళం..
- పూరి గుడిసెల్లో ఉన్నవారికి ఇల్లు ఎక్కడ..?
- అర్హులు బయట.. అనర్హులు లోపల.. ?



2



## బాల్య వివాహాలు జరిపించిన వారిపై కఠిన చర్యలు తప్పవు

- మండల తహశీల్దార్ శ్రీ తోట రవీందర్.
- గ్రామంలో బాలల సమస్యల తక్షణ పరిష్కారానికి VCPC ఏర్పాటు.

2

## పది పరీక్ష కేంద్రం తనిఖీ

పర్యటనలో పాల్గొన్న జిల్లా ఉల్లాస్ కోఆర్డినేటర్..




9

## గ్రామ సభలు ప్రజల దృష్టి మరల్చేందుకే: ఉల్లెంగుల సందీప్



జనగామ ఏప్రిల్ 2 (డిడి 9 వార్త) బ్యూరో

కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే, గ్రామ సభలను నిర్వహిస్తున్నదని బీఆర్ఎస్ జనగామ పట్టణ యువజన అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్ ఆరోపించారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రజల నుంచి పలుమార్లు దరఖాస్తులు స్వీకరించడం తప్ప స్పష్టమైన ఫలితాలు కనిపించడంలేదని విమర్శించారు. ఆరు గ్యారెంటీల అమలుపై ప్రభుత్వం విఫలమైందని, ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చలేకపోయిందని పేర్కొన్నారు. మహిళలకు ₹2500 ఆర్థిక సహాయం, తులం బంగారం, కొత్త పింఛన్ల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదని ఆయన అన్నారు. రైతు భరోసా పథకం కూడా పలుసార్లు అమలుకాకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పింఛన్ల పెంపు విషయంలో ఆలస్యం జరుగుతుండటంతో లబ్ధిదారులు కష్టాలు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని ఉల్లెంగుల సందీప్ డిమాండ్ చేశారు.

## పేసా చట్టం అమలు చేయాలి



మంగపేట ఏప్రిల్ 02డీడీ 9 వార్త

తెలంగాణ ప్రభుత్వం ములుగు జిల్లాలో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజులకార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న ఏజెన్సీ గ్రామపంచాయతీలలో, పేసా చట్టం ప్రకారం ప్రతి అభివృద్ధి కార్యక్రమం పేసా గ్రామసభ అనుమతితోనే చేపట్టాలని ఆదివాసి సేన ములుగు డివిజన్ అధ్యక్షులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ములుగు జిల్లా 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఇందిరమ్మ ఇల్లు మరియు ఇతర ప్రభుత్వ పథకాల అమలులో LTR1/59, 1/70 చట్టాలు మరియు PESA Act, 1996 ఉల్లంఘనలు జరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఉల్లంఘనలను నివారించడానికి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు.

అలాగే, ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న అధికారులు చట్టాల అమలుపై చిత్తశుద్ధితో వ్యవహరించకుండా, కేవలం ఏజెన్సీ అలవెన్స్‌పై ఆసక్తి చూపుతున్నారని విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతంలో అధిక వలసలు జరగడం కూడా ఇదే పరిస్థితికి నిదర్శనమని పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇల్లు మరియు ఇతర పథకాల కింద గిరిజనేతరులు దరఖాస్తులు సమర్పించడం, వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయడం జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇది 5వ షెడ్యూల్ ప్రాంతానికి వర్తించే LTR చట్టాల స్పష్టమైన ఉల్లంఘన అని అన్నారు. LTR చట్టాల ప్రకారం గిరిజనేతరులు ఏజెన్సీ ప్రాంతంలో స్థిరాస్తులు కలిగి ఉండటం చట్ట విరుద్ధమని, అటువంటి కేసులపై సెక్షన్ 6(A) & 6(B) ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు.

కానీ, ఈ నిబంధనలను పక్కనపెట్టి గిరిజనేతరులను పథకాల లబ్ధిదారులుగా ఎంపిక చేయడం చట్టపరంగా తప్పు మాత్రమే కాకుండా స్థానిక గిరిజనుల హక్కులను హరించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు.

**డిమాండ్లు:**

1. 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఇందిరమ్మ ఇల్లు మరియు ఇతర పథకాల లబ్ధి కేవలం స్థానిక గిరిజనులకు మాత్రమే పరిమితం చేయాలి.
2. చట్ట విరుద్ధంగా దరఖాస్తు చేసిన గిరిజనేతరుల దరఖాస్తులను తక్షణమే రద్దు చేయాలి.
3. LTR చట్టాలను ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 6(A) & 6(B) ప్రకారం వెంటనే కేసులు నమోదు చేయాలి.
4. గిరిజనేతరులను నాన్‌ఏజెన్సీ ప్రాంతాలకు పరిమితం చేసి, అక్కడే పథకాల లబ్ధి కల్పించాలి.
5. PESA Act, 1996 ప్రకారం గ్రామసభకు ఉన్న అధికారాలను గౌరవిస్తూ, అన్ని పథకాల లబ్ధిదారుల ఎంపికను తప్పనిసరిగా పేసా గ్రామసభల ద్వారా మాత్రమే నిర్వహించాలి.

లేని యెడల ములుగు జిల్లా వ్యాప్తంగా దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆదివాసి సేన నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన ములుగు జిల్లా కమిటీ సభ్యులు ఆలం శ్రీను, పీరీల భాస్కర్, మంకిడి శ్రీను, కల్తీ రామకృష్ణ పాల్గొన్నారు.

# ఇల్లు ఎవరికో.. న్యాయం ఎవరికో ..?

- **గ్రామ సభలో ఇందిరమ్మ ఇళ్లపై గ్రామస్తుల గళం..**
- **పూరి గుడిసెల్లో ఉన్నవారికి ఇల్లు ఎక్కడ..?**
- **అర్హులు బయట.. అనర్హులు లోపల.. ?**





**ఏప్రిల్ 02 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం వి ఆర్ కే పురం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రజా పాలన ప్రజాప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ డి. రమ్య అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించబడింది. ఈ సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు హాజరై ప్రభుత్వ పథకాలపై వివరాలు అందించారు. ఈ సందర్భంగా గ్రామసభలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై తీవ్ర చర్చ జరిగింది. హౌసింగ్ ఏఈ జాషువాను వార్డ్ మెంబర్ బద్దీ ప్రశాంత్ నిలదీస్తూ, లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. నివసిస్తున్న నిజమైన అర్హులైన వారికి ఇల్లు ఇవ్వకుండా, గతంలో విద్యుత్ ఘాతంతో ఇల్లు కోల్పోయిన వారికి కూడా న్యాయం చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన హౌసింగ్ ఏఈ జాషువా మాట్లాడుతూ.. త్వరలో రెండో దశ ఇందిరమ్మ ఇల్లు రానున్నాయని తదుపరి గ్రామసభలో పారదర్శంగా ఎంపిక చేసి నిజమైన లబ్ధిదారులకు ఇల్లు అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం అధ్యక్షుడు దర్ర దామోదర్ మాట్లాడుతూ.. గ్రామ పరిధిలోని పంట పొలాలకు వెళ్లే రహదారులు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, సుమారు 6 కిలోమీటర్ల మేరా రహదారి నిర్మాణం అవసరం ఉందని, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో అయినా రోడ్లు నిర్మించాలని ఆయన తాసిల్దారును కోరారు. గోదావరి వరదల కారణంగా గత పది సంవత్సరాలలో వందల ఎకరాల పంట భూములు నష్టపోయాయని, ఇసుక మేటల వల్ల వ్యవసాయం దెబ్బతింటుందని, ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గోదావరి ఒడ్డున కరకట్ట నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో జమ్మిలాల్ , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ జాషువా, ఎలక్ట్రికల్ ఏఈ హనుమాన్ దాస్, ఎంఆర్ఐ మల్లయ్య, టెక్నికల్ అసిస్టెంట్ సాయి, ఐకెపి శంకరమ్మ, పాఠశాల హెచ్ఎం, సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున రావు, ఉప సర్పంచ్ పూనం రాజేశ్వరి, వార్డుమెంబర్ రవి, బోగట పవన్, దర్ర పార్వతి, మంగ వేణి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో దూసుకుపోతున్న ప్రజా ప్రభుత్వం

**చింతకాని,ఏప్రిల్ 02,(డీడీ9 వార్త):**

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నాగులవంచ సర్పంచ్ నారగాని రాంబాయి,మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు అన్నారు.నాగులవంచ గ్రామ రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై గ్రామ సభ నిర్వహించడం జరిగింది.సభను ఉద్దేశించి ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల్లో మూడు నెలలు పూర్తయింది.ఆర్థిక సవాళ్లు అధిగమిస్తూ గత పాలకులు తప్పిదాలను సరిచేస్తూ సంక్షేమ అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా మన ప్రభుత్వం పనిచేస్తుంది. మేము పాలు కులం కాదు సేవకులం అనే నినాదంతో మహాలక్ష్మి పథకం,ఉచిత బస్సు సౌకర్యం, 500 కే గ్యాస్ సిలిండర్,200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్,ఆరోగ్యశ్రీ,రేషన్ కార్డులు,సన్నబియ్యం, ఇందిరమ్మ ఇల్లు, మహిళా సాధికారత వంటి పథకాలు, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం,ప్రజా ప్రభుత్వం సేవా భావంతో పనిచేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ బుద్దే చిరంజీవి, ఉప సర్పంచ్ అంబటి శరత్, మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం,గ్రామ వార్డు మెంబర్లు,గ్రామ పెద్దలు ఆలస్యం బసవయ్య, నారగాని శ్రీనివాసరావు,అంబటి శాంతయ్య,ఆలస్యం రవి, వంకాయలపాటి లచ్చయ్య,తోటకూరి వెంకటనరసయ్య, కోలేటి నాగేశ్వరరావు,గార్లపాటి కాంతారావు,కోలేటి పెద్దబ్రహ్మయ్య, పడిశాల ఆనందరావు,ఆలస్యం శ్రీను, అబాల వెంకన్న, కదిమళ్ళ రామారావు,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి వేణు, సూపర్వైజర్ కృష్ణారావు, సొసైటీ సీఈవో శ్రీనివాసరావు, హాస్టల్ వార్డెన్ వెంకటేశ్వరరావు,అంగన్వాడీ టీచర్స్,ఐకెపి సభ్యులు ఆశా వర్కర్లు,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు,వివిధ రాజకీయ పార్టీనాయకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలు జరిపించిన వారిపై కఠిన చర్యలు తప్పవు

- **మండల తహశీల్దార్ శ్రీ తోట రవీందర్.**
- **కమలాపురం ప్రత్యేక అధికారి శ్రీ సురేష్.**



**మంగపేట ఏప్రిల్ 02డీడీ 9 వార్త**

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగపేట మండలంలోని కమలాపురం, మంగపేట, బోరు నర్సాపురం గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించబడ్డాయి. ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశాలలో భాగంగా కమలాపురంలో మండల తహశీల్దార్ రవీందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ గ్రామ సభలను నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ చేసుకోవాలని సూచించారు. అనంతరం వారు మాట్లాడుతూ మంగపేట మండలంలో బాల్య వివాహాలను తగ్గించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరికీ ఉందని, ఎవరైనా బాల్య వివాహాలకు సహకరించిన, జరిపించిన, ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. అనంతరం కమలాపురం మేజర్ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి సురేష్ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని, గ్రామ స్థాయిలో బాలల కి సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం గ్రామ బాలల పరిరక్షణ కమిటీని సంప్రదించాలని సూచించారు. అనంతరం పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ కమిటీ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ మంత్రివర్యులు డా. ధనసరి అనసూయ (సీతక్క) సహకారంతో మేజర్ గ్రామాన్ని పరమ అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఆ తర్వాత మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ తరఫున ప్రతినిధిగా హాజరైన ప్రొటెక్షన్ అధికారి N. హరికృష్ణ ముందుగా గ్రామంలో గ్రామ సర్పంచ్/ప్రత్యేక అధికారి అధ్యక్షతన, అంగన్వాడీ టీచర్ కన్వీనర్‌గా గ్రామ బాల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేశారు. బాల్య వివాహాలు, బాల కార్మికత్వం, బాలలపై వేధింపులు, అక్రమ దత్తత వంటి సమస్యలను గ్రామస్థాయిలోనే నివారించేందుకు ఈ కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని హరికృష్ణ తెలిపారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ విభాగం ములుగు ఆధ్వర్యంలో ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో నిలుపుదల చేసిన బాల్య వివాహాలు, రక్షించిన బాల కార్మికులు, వివిధ వేధింపుల నుంచి కాపాడిన చిన్నారుల సంఖ్యలను ఆయన వెల్లడించారు. అదేవిధంగా బాలల హక్కుల పరిరక్షణ చట్టాలను, వాటిని ఉల్లంఘిస్తే చట్ట పరంగా విధించే శిక్షలను గుర్చి ప్రజలకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో 1098/112 చైల్డ్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని సూచించారు, అదేవిధంగా చైల్డ్ హెల్ప్ లైన్ కి ఎలా కాల్ చేయాలి అనే విషయం పై టెస్ట్ కాల్ చేసి వివరించారు. అలాగే ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన పౌష్టికహారం మరియు పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నామని, ప్రభుత్వం కార్పొరేట్ కి దీటుగా అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. అదేవిధంగా సఖి కేంద్రం సేవలు, 181 హెల్ప్‌లైన్, మహిళా సాధికారత కేంద్రం ద్వారా అందించే సేవలపై అవగాహన కల్పించారు. ఉపాధి హామీ APO, ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ సిబ్బంది, ANM/ఆశా కార్యకర్తలు, పోలీసు సిబ్బంది, ఇతర శాఖల అధికారులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజల జీవితాలలో స్పష్టమైన మార్పు తీసుకురావడం ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- **స్థానిక చట్టసభలే గ్రామసభలు.**
- **గ్రామసభ తీర్మానం ద్వారానే ప్రభుత్వ పథకాల అమలు, సమస్యల పరిష్కారం.**
- **రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**





**గోవిందరావుపేట, ఏప్రిల్ 2 ( డి డి 9 వార్త)**

ప్రజల జీవితాలను స్పష్టమైన మార్పు తీసుకురావడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, స్థానిక చట్టసభలే గ్రామ సభలని, గ్రామ సభ తీర్మానం ద్వారానే ప్రభుత్వ పథకాలు అమలు చేయడం, సమస్యలను పరిష్కరించుకుంటూ గ్రామాలను అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి గ్రామ సభలు దోహదపడతాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి, సీతక్క తెలిపారు.

గురువారం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలం లోని చల్వాయి గ్రామం లో ప్రజాపాలన ... ప్రగతి ప్రణాళిక గ్రామ సభ కు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహిళ శిశు సంక్షేమ శాఖ సెక్రెటరీ అనిత రామచంద్రన్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి హాజరు అయ్యారు. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన రెండు సంవత్సరాల మూడు నెలలలో ప్రభుత్వం అమలు చేసిన పథకాలు సాధించిన విజయాలు ప్రగతి అంశాల వీడియో సందేశాలను గ్రామస్తులకు స్క్రీన్ ల ద్వారా ప్రజలకు తెలియజేశారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాలలో సమస్యలను పరిష్కరించడానికి, గ్రామ అభివృద్ధి కోసం 99 రోజుల ప్రణాళిక ప్రగతిని కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. గ్రామ పంచాయతీలలో నూతన పాలకవర్గం ఏర్పడిన తరువాత గ్రామాలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు జరగాల్సిన కార్యక్రమాలకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వాటి అమలు, ప్రజలకు కావాల్సిన ప్రయోజనాలు, తలెత్తిన సమస్యల పరిష్కారానికి గ్రామ సభల ద్వారా ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకొని తీర్మానాల ద్వారా గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు పోతాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అర్హులైన వారు గ్రామసభల ద్వారా మళ్లీ దరఖాస్తు సమర్పించ వచ్చని స్పష్టం చేశారు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటలలోనే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అమలు చేయడం జరిగిందని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 5 లక్షల నుంచి 10 లక్షల పెంపొందించడం జరిగిందని, పేదవారు కడుపునిండా భోజనం చేయాలనే ఉద్దేశం తో సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ వ్యాపార రంగాలలో స్థిరమైన ఆర్థిక సాధించే విధంగా ప్రోత్సహించడం జరుగుతుంది పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల రెండవ విడత లో స్థానిక సర్పంచ్ అధికారుల ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రెటరీ అనిత రామచంద్రన్ మాట్లాడుతూ చల్వాయి గ్రామంలో కొత్త రేషన్ కార్డులు అందించడం జరిగిందని,73 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్య ఇస్తూ మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించబడిందని, ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 10 వేల కోట్ల రూపాయల ఖర్చు మహిళ లకు ఆదా అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులను, సాధించిన ప్రగతిని వివరాలను ప్రజలకు తెలియజేశారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరా మహిళా శక్తి ఐకెపి సెంటర్ల ద్వారా తోడ్పాటు అందించడం జరుగుతున్నాయని, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రైతు బీమా పథకాల అమలు చేస్తున్నామని తెలిపారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం రాబోయే కాలంలో పాఠశాల విద్యార్థులకు అల్పాహారం, రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరా బీమా పథకం అనే నూతన పథకాలను ప్రవేశపెట్టబోతున్నట్లు తెలిపారు. అనంతరం తాడ్వాయి మండలానికి చెందిన 21 కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.తో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. అంతకముందు చల్వాయి గ్రామంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఉపాధి హామీ పథకం 10 లక్షల రూపాయల నిధులతో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, రాష్ట్ర పంచాయతీ రాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, సర్పంచ్ మేకల రాధ, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డి పి ఓ వెంకయ్య, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం – ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

- **ప్రజాపాలన ప్రగతి గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే**
- **900 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు – వాజేడులో ఎమ్మెల్యే వెల్లడి**

**వాజేడు, ఏప్రిల్ 2 (డీడీ9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండలంలో భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నిజం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. వాజేడు మండలంలో సుమారు 900 మందికి ఇళ్ల మంజూరు జరిగిందని వెల్లడించారు. అర్హులైన ప్రతి పేదవారికి ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా వేగంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం జంగాలపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన "99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" గ్రామసభలో పాల్గొని ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, భవిష్యత్తు ప్రణాళికలను ప్రజలకు వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీకాంత్ నాయుడు, ఎమ్మార్వో శ్రీనివాస్, నాగారం సర్పంచ్ బోదెబోయిన స్వరూప, ఉప సర్పంచ్ మందపాటి సుబ్బరాజు, ములుగు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, కాంగ్రెస్ నాయకులు వత్సవాయి జగన్ బాబు, కళ్యాణ్ బాబు, మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.





# బుచ్చంపేటలో గ్రామసభ విజయవంతం

- **ప్రజా ప్రభుత్వం లో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు..**

**మంగపేట ఏప్రిల్ 02డీడీ 9 వార్త**

మంగపేట మండలం లోని బుచ్చంపేట గ్రామ పంచాయతీ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా తీసుకున్న ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక గ్రామ సభకు హాజరైన ఏ శ్రీనివాస్ స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం చే 99 రోజుల ప్రణాళిక లో గ్రామ సభలు నుండి మొదలు అవ్వగా ప్రభుత్వం లో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి అధికారులచే పర్యవేక్షణ చేసి అందరికి లబ్దిచేకురెలా సంబంధిత అధికారుల దృష్టికీ తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా నిర్ణయం తీసుకుంటారు అదేవిధంగా గ్రామాలలో నెల కొన్న సమస్యలు ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీ ల దృష్టికీ ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక దరఖాస్తు ద్వారా తీసుకెళ్తే అన్ని సమస్యలకు కచ్చితంగా పరిష్కారం లభిస్తుంది అని తెలియజేశారు ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్ ups స్కూల్ హెడ్ మాస్టర్ రఘుపతి లైన్ ఇన్ స్పక్టర్ నటరాజ్ మరియు కారోబార్ లక్ష్మణ్ మరియు అంగన్వాడి టీచర్లు మంగమ్మ సంధ్య రాధమ్మ మరియు ఆశ వర్కర్ల లక్ష్మి మహిళా సంఘాలు సిఏ పగిడిపల్లి లలిత అన్ని శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు...



# గ్రామాభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలని లింగాల జగదీష్ చందర్ రెడ్డి పిలుపు

**జనగామ ఏప్రిల్ 2 (డిడి 9వార్త ) బ్యూరో**

ప్రజాపాలన ప్రగతిప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సర్పంచ్ పోకల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి గ్రామ పెద్ద లింగాల జగదీష్ చందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ శాఖల అధికారులు తమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో 107 కొత్త రేషన్ కార్డులు మంజూరు కాగా, జనాభా 1363గా నమోదైంది. రైతు భరోసా కింద 565 మంది రైతులు లబ్ధి పొందుతుండగా, ఉపాధి హామీ పథకంలో 232 మంది పని చేస్తున్నారు. అంగన్వాడీ ద్వారా గుడ్లు, యూనిఫామ్‌లు పంపిణీ కొనసాగుతుండగా, 557 మందికి ఇంధిరమ్మ చీరలు అందించారు. గ్రామంలో 207 మంది పెన్షన్ లబ్ధిదారులు ఉన్నారు. గ్రామాభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సందీప్,ఉపసర్పంచ్ చింత నరేష్ వార్డు సభ్యులు, ప్రజలు,అధికారులు పాల్గొన్నారు.

# మేడారంలో మొక్కులు చెల్లించిన జనగామ వాసులు

**జనగామ, ఏప్రిల్ 2 (డిడి 9వార్త ) బ్యూరో**



ప్రసిద్ధ మేడారం సమ్మక్క-సారలమ్మ దేవస్థానాన్ని జనగామ ప్రాంతానికి చెందిన భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. యువకులు సమూహంగా చేరుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడం విశేషం. దేవస్థానంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. బూడిద శ్రీకాంత్ పుల్కొజు వీవేక్ , చంద్రశేఖర్, రామ్ దయాకర్, రాజు, షేరత్ పాల్గొన్నారు.

# మహిళలు కోటీశ్వరులు కావడమే సీఎం సంకల్పం

- ఇచ్చిన హామీలు అమలు చేసిన ప్రభుత్వం
- మంత్రి సీతక్క సహకారంతో మల్లంపల్లి సమగ్ర అభివృద్ధి
- కాంగ్రెస్ పార్టీ మల్లంపల్లి మండల అధ్యక్షురాలు కుసుమ సునీత



**డీ డీ 9 వార్త, ములుగు :**
మహిళలను కోటీశ్వరులను చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పమని కాంగ్రెస్ పార్టీ మల్లంపల్లి మండల అధ్యక్షురాలు కుసుమ సునీత అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మల్లంపల్లిలో గురువారం జరిగిన గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల మేలు చేస్తున్నారని అన్నారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీత సహకారంతో ములుగు నియోజకవర్గం సంపూర్ణంగా అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు. మల్లంపల్లి మండలం ఏర్పాటు జరిగినప్పటి నుండి కాంగ్రెస్ ప్రభుత్వము నిధులు కేటాయించడంతో మండలం అభివృద్ధి చెందుతుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, మహిళలు పాల్గొన్నారు.





# చింతూరు గ్రామ సభలో నిధుల వివరాలు వెల్లడించాలని గ్రామస్తుల డిమాండ్

**వాజేడు, ఏప్రిల్ 2 (డీడీ9 వార్త):**
ములుగు జిల్లా వాజేడు మండలం చింతూరు గ్రామ పంచాయతీ గ్రామ సభలో గ్రామస్తులు పలు ముఖ్యమైన అంశాలపై సెక్రటరీ, సర్పంచ్‌లకు వినతులు సమర్పించారు. గ్రామ అభివృద్ధి పనులు, నిధుల వినియోగంపై పూర్తి పారదర్శకత కల్పించాలని కోరారు. గ్రామస్తులు 2025 సంవత్సరం నుండి 2026 మార్చి వరకు గ్రామ పంచాయతీకి వచ్చిన నిధుల వివరాలు, వాటి ఖర్చు విధానం, చెక్కుల ఉపసంహరణ తేదీలతో సహా పూర్తి వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఇంటి పన్ను ద్వారా వచ్చిన ఆదాయం ఎంత? ఆ మొత్తాన్ని ఏ ఖాతాలో, ఏ తేదీన జమ చేశారో రసీదులతో సహా తెలియజేయాలని కోరారు. అదేవిధంగా ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్ల వివరాలు, వాటి స్థానం, ఖర్చు చేసిన నిధులపై సమాచారం ఇవ్వాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితా నకలు ఇవ్వడంతో పాటు, ఇందిరమ్మ కమిటీ సమావేశం తేదీ, తీర్మానాల వివరాలను సమాచార హక్కు చట్టం ద్వారా వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ సమస్యలపై కూడా గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ధర్మవరం నుండి చెరుకూరు వెళ్లే రహదారి పక్కన పేరుకుపోతున్న చెత్తను వెంటనే తొలగించి డంపింగ్ యార్డ్‌కు తరలించాలని కోరారు. చెత్త వేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణను క్రమబద్ధంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇక ధర్మవరం-చింతూరు గ్రామాల మధ్య ఆవుల వెంకన్న ఇంటి వద్ద నుండి అంద్రు శీను ఇంటి వరకు ఉన్న దెబ్బతిన్న రహదారిని రెండు పంచాయతీలు సమన్వయంతో పునర్నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముతేబోయిన మహేందర్‌తో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆనందభాష్పాల వీడ్కోలు సంబరాలు!!

- మధుర స్మృతులతో బై బై చెప్పకున్న స్టూడెంట్స్
- ఆటపాటలతో హోరెత్తించిన నృత్యాలు
- కేరింతలు, చప్పట్లతో మారుమ్రోగిన హాల్
- ప్రతి విద్యార్థికి ఎదురయ్యే రోజు ఫేర్వెల్ డే
- ఉన్నత లక్ష్యంతో ముందు అడుగులు వేయండి
- మహర్షి డిగ్రీ కళాశాల డైరెక్టర్ దాసరి రామ్మోహన్

**డీడీ9 వార్త/ రామగుండం ఏప్రిల్ 03:**
గోదావరిఖని మహర్షి డిగ్రీ కళాశాల ఫేర్వెల్ డే వేడుకలు అంగరంగ వైభవంగా, విద్యార్థుల కేరింతలు, నృత్యాలతో బుధవారం ఘనంగా కొనసాగాయి. ఈ వేడుకలను కళాశాల డైరెక్టర్ దాసరి రామ్మోహన్ జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి విద్యార్థికి ఎదురయ్యే రోజు ఫేర్వెల్ డే అని తాను ఈ రోజున ఎంతో సంతోషంగా కార్యక్రమంలో పాల్గొని మధుర క్షణాలను గడిపానని తెలిపారు. విడిపోతున్నప్పుడు భావోద్వేగానికి లోనయ్యానని అన్నారు. ప్రతి స్టూడెంట్ కూడా ఉన్నత లక్ష్యంతో ముందు అడుగులు వేయండి అని సూచించారు. నేటి ఆధునిక కాంపిటీషన్ ప్రపంచంలో అద్భుతమైన ప్రతిభ చాటి ఉద్యోగ అవకాశాలు పొందాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు సినీ పాటలకు డాన్స్ చేస్తూ, పాటలు పాడుతూ, తమ అనుభవాలను, కళాశాల లెక్చరర్ల సపోర్ట్ తదితర అంశాలను కన్నీటి పర్యంతమవుతూ ప్రకటించారు. నేడు విడిపోవడం అంటే రేపు ఉన్నత స్థాయిలో స్థిరపడి మరోమారు గొప్పగా కలుసుకోవడం అని లెక్చరర్లు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వి.రఘుపతి, ప్రిన్సిపాల్, లెక్చరర్లు, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.







# 4వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

- ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించిన పావని
- మంత్రి సీతక్క సహకారంతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తా

**డీ డీ 9 వార్త, ములుగు :**
వార్డు అభివృద్ధికి వార్డు ప్రజల సంక్షేమానికి మంత్రి సీతక్క సహకారంతో కృషి చేస్తానని నాలుగో వార్డ్ కౌన్సిలర్ గుంటూజు పావని అన్నారు. 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు అభ్యర్థనలను అభివృద్ధి సూచనలను స్వీకరించారు. అలాగే ప్రభుత్వ పథకాలపై ఆమె ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, సిబ్బంది వార్డు, సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహించిన గ్రామసభ..

- సర్పంచ్ శ్రీమతి ఏనిక శ్వేత అధ్యక్షతన గ్రామసభ విజయవంతం
- ప్రత్యేక అధికారిగా పాల్గొన్న MEO స్వర్ణజ్యోతి.

**మణుగూరు.ఏప్రిల్ 2 (డి డి 9వార్త)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలులో భాగంగా నిర్వహిస్తున్న గ్రామసభలలో భాగంగా.. గురువారం నాడు మణుగూరు మండలం,కూనవరం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రాథమిక పాఠశాల ఆవరణలో గ్రామసభను సర్పంచ్ శ్రీమతి ఏనిక శ్వేత అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజలను ఉద్దేశించి MEO స్వర్ణ జ్యోతి రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల అమలు గురించి వివరించారు. ఇందిరమ్మ ఇళ్లు,గృహజ్యోతి, మహలక్ష్మి తదితర పథకాల గురించి వివరించారు.రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు.కూనవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి ఏనిక శ్వేత మాట్లాడుతూ..ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో బ్రతికేలా, ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ఆమె తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని,ప్రజలకు ఏవిధమైన సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆమె తెలియచేశారు.అనంతరం గ్రామసభకు హాజరైన ప్రజలనుండి వివిధ అంశాలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి ఏనిక శ్వేత, ఉప సర్పంచ్ మనోజ్ కుమార్, వార్డు సభ్యులు మిడిదొడ్ల లోకేష్, బర్ల శ్వేతన్, గుండి దేవా, చీమల రాంబాబు,కొల్లు ఉదయశ్రీ, పాయం పద్మ, ఎనిక సరోజినీ, మల్లీశ్వరి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



# మండలగూడెం గ్రామసభలో సంక్షేమం–అభివృద్ధిపై చర్చ

**జనగామ ఏప్రిల్ 2(డిడి 9వార్త ) బ్యూరో**
ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలగూడెం గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు ప్రజలు భారీగా హాజరయ్యారు. సర్పంచ్ ద్యాగల రాజశేఖర్ అధ్యక్షతన, సెక్రటరీ రమేష్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ పథకాలపై వివరించగా, గ్రామ సమస్యలపై చర్చించారు. గృహ జ్యోతి విద్యుత్ సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్య పొందాలని తల్లిదండ్రులకు సూచించారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రజల సంక్షేమం కోసం 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు

- **స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**
- **పిల్లల సంక్షేమ పర్యవేక్షణకు గ్రామ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఏర్పాటు**
- **ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలి**




**బోనకల్,ఏప్రిల్ 02,(డీడీ9 వార్త):**

ప్రజా శ్రేయస్సు కోసం 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అమలు చేస్తున్న వివిధ పథకాలు,ప్రభుత్వం అమలు చేయబోయే వివిధ పథకాలను వివరించేందుకు గ్రామ సభ ఏర్పాటు చేసుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రతి ఇంటికి 5 లక్షల బీమా కల్పించే దిశగా ప్రభుత్వం ఇందిరమ్మ బీమా పథకం ప్రవేశపెడుతుందని అన్నారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ,ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సంఘాలకు వడ్డీ లేని బ్యాంకు లింకేజీ రుణాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. వివిధ శాఖల ద్వారా గ్రామంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల గురించి కూడా గ్రామసభలో చర్చ జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పేరిట ప్రభుత్వం 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ తీసుకుందని అన్నారు.వైద్య శాఖ, రోడ్డు భద్రత,మహిళా సంక్షేమం, యువజన క్రీడా శాఖ,త్రాగునీటి సరఫరా,వ్యవసాయం వంటి వివిధ శాఖల ద్వారా జూన్ 12 వరకు వివిధ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు.వైద్య శాఖ ద్వారా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక హెల్త్ క్యాంపు నిర్వహణ,గ్రామాలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.ఏప్రిల్ 13 నుంచి 18 వరకు అరైవ్ అలైవ్ ప్రోగ్రాం ద్వారా రోడ్డు భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పన,ప్రమాదాలు అధికంగా జరిగే బ్లాక్ స్పాట్ గుర్తించి అక్కడ అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు.గ్రామ అభివృద్ధి కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని,మనకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు దృష్టిలో ఉంచుకొని రాబోయే 5 సంవత్సరాలలో ఎటువంటి కార్యక్రమాలు చేపట్టాలో ప్రాధాన్యత ప్రకారం ఎంపిక చేసుకోవాలని అదనపు కలెక్టర్ శ్రీజ సూచించారు.సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగంగా లబ్దిదారులకు లబ్ది చేకూరే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామాలలో ఏఎన్ఎం, ఆశా, తల్లితండ్రులు, సర్పంచ్, ఉప సర్పంచ్, ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో గ్రామ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఏర్పాటు చేయాలని,బాల్య వివాహాలను అడ్డుకోవడం, పిల్లలందరూ చదువుకునేలా చూడటం, పిల్లలకు మంచి పోషకాహారం అందేలా చూడటం వంటి చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.పాఠశాలల వద్ద కోతుల సమస్య పరిష్కరించడం కోసం దశల వారీగా సోలార్ ఫెన్సింగ్ పంచాయతీ నిధులతో ఏర్పాటు చేయాలని అన్నారు.మన పిల్లల భవిష్యత్తు చాలా కీలకమని, పిల్లలు ఎట్టి పరిస్థితుల్లో డ్రగ్స్ వంటి వాటికి అలవాటు పడవద్దని,బయట ఇచ్చే చాక్లెట్, చిరు తిండ్లను పిల్లలు తినకుండా అవగాహన కల్పించాలని అన్నారు.అనంతరం గ్రామసభలో పంచాయతీ పరిధిలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ది పొందిన ప్రజల వివరాలు ప్రదర్శించి, లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఎంపిడివో రమాదేవి, తహసీల్దార్ రమాదేవి, ముష్టికుంట గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఎస్కె. సైదులు, ఎఇఓ త్రివేణి,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రభుత్వం

- **రూ.10 లక్షలతో మండల సమైక్య భవనం**
- **మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు**
- **వెంకటాపూర్ వివోఏ శెట్టి మంజుల**



**డీ డీ 9 వార్త, ములుగు :**

మహిళా సంఘాల అభ్యున్నతికి రేవంత్ రెడ్డి సర్కారు కృషి చేస్తుందని వెంకటాపూర్ వివోఏ శెట్టి మంజుల అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో రూపాయిలు 10 లక్షలు వెచ్చించి మండల సమైక్య భవనం నిర్మించేందుకు సహకారం అందించిన మంత్రి సీతక్కకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. వడ్డీ లేని రుణాలు అందించడంతో మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మహిళలు రుణపడి ఉంటారని ఆమె అన్నారు.



# ప్రజాపాలనలో అలరించిన కళాజాత

**డీ డీ 9, వార్త, ములుగు :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గోవిందరావుపేట మండలం లోని సెల్వాయి గ్రామంలో వెంకటాపూర్ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ సమాచార పౌరసంబంధాల శాఖ వారి ఆధ్వర్యంలో సాంస్కృతిక సారథి కళాకారులచే ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై మూఢనమ్మకాలపై రోడ్డు భద్రత వారోత్సవాలపై వన సంరక్షణపై కళాకారులచే ఆటపాట నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీం లీడర్ రాగుల శంకర్, రహీముద్దీన్, కనకం రాజేందర్, బోడ కిషన్, రేలా విజయ్, అమ్మ పాట తిరుపతి, గోల్కొండ నరేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవి పేటలో ఘనంగా ప్రజాపాలన ప్రగతి కార్యక్రమం

- **ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట**
- **లక్ష్మీదేవి పేట గ్రామ సర్పంచ్ వంశవతి రమేష్**



**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళలు గ్రామస్థాయి అధికారులు వార్డు సభ్యులు గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వంశవతి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని అన్నారు. సర్పంచిగా గెలుపొందిన నాటి నుండి ఇప్పటివరకు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆమె వివరించారు. లక్ష్మీదేవి పేట గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ సహకరిస్తున్న పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుధాకర్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఉప సర్పంచ్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బీరమయ్య జాతర ఏప్రిల్ 4 నుంచి ఘనంగా ప్రారంభం

**వాజేడు, ఏప్రిల్ 2 (డీడీ9 వార్త):**



తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతమైన లొట్టిపిట్ట గండి వద్ద ప్రసిద్ధ బీరమయ్య (భీష్మ శంకరుడు) జాతర ఈ నెల 4 నుంచి 6వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వాజేడు మండలంలోని టేకులగూడెం గ్రామానికి చెందిన గిరిజనులు తమ సాంప్రదాయం ప్రకారం ఈ జాతరను నిర్వహించనున్నారు. జాతర మొదటి రోజు శనివారం ఉదయం నుంచే సమీప గ్రామాల ప్రజలు తమ దేవరలను ఊరేగింపుగా జాతర ప్రాంగణానికి తీసుకువస్తారు. రాత్రి సమయంలో గిరిజనులు సంప్రదాయ నృత్యాలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆదివారం తెల్లవారుజామున గంగా స్నానాలు చేసి బీరమయ్యను ప్రతిష్ఠించి, భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. సోమవారం భక్తులు తమ గ్రామాలకు తిరుగు ప్రయాణం ప్రారంభించడంతో జాతర ముగియనుంది. జాతర దృష్ట్యా టేకులగూడెం గ్రామస్తులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయ పరిసరాలను శుభ్రపరచడంతో పాటు, భక్తుల కోసం చలువ పందిళ్లు ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించారు.

# లింగాలలొ ప్రజాపాలనలొ ప్రగతి బాటలు...!!

- **గ్రామపంచాయితిలొ ప్రజల కోసం పనులు,,,**
- **కొత్తపించన్లు ఇందిరమ్మఇండ్లు ,రైతుభరోసా,,**
- **99రోజుల ప్రజాపాలనలొ సమస్యలు పరిస్కారం,,,**
- **జి పి పరిదిలొ అభివృద్ధి దిశగ పనులు చేడుతం,,**



**ఏటూరునాగారం క్రైం**
**డిడి9వార్త ఏప్రిల్ 02**

ప్రజాపాలనలొ బాగంగాలింగాల గ్రామపంచాయితీలొ గ్రామసభను నిర్వహించారు

లింగాల పరిదిలొని గ్రామాల ప్రజలు పించన్లుకావాలని అర్జిలు పెట్టుకున్నారు ఇందిరమ్మ ఇండ్లు కావాలని,,

కొత్తరేషన్ కార్డులు,,రైతుభరోసా కావాలని కోరారు మొత్తం 90

అర్జీలు పెట్టారు సర్పంచు మొగిలిపెల్లి రవీందర్ మాట్లాడుతు అర్జీలన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లి

పరిస్కారానికి కృషిచేస్తామని

తెలిపారు గ్రామంలొ రోడ్లనిర్మాణం సైడుకాలువలు నిర్మాణానికి ప్రతిపాధలు పంపిస్తామన్నారు గ్రామాలలొ నెలకొన్న సమస్యలను పరిస్కరించుటకు అధికారుల సాయసాకారంతొ అభివృద్ధిచేసెందుకు ప్రణాళికలు సిద్దంచేస్తామని సభదృష్టికి తెచ్చారు గ్రామసభలొ ప్రజలు పెద్ద ఎత్తున హజరవడం విషేశంగా ఉందని గ్రామస్తులు అధికారులు గ్రామపెద్దలు అన్నారు ,,సర్పంచు ప్రజలకు సం అభివృద్ధికి బాటలు వేస్తున్నారని ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు సర్పంచు రూపొందించిన ప్రణాళిక ళిక ఎజెండాను కార్యదర్శి మొడెంరమేష్ గ్రమసభలొ చదివి వినిపించారు,,



## క్షేమంగా మీ గమ్యస్థానాలకు చేరండి

**వాజేడు, ఏప్రిల్ 2 (డీడీ9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ పేరూరు మార్కెట్ ప్రాంగణంలో పలు వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారులను ఉద్దేశించి మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం ప్రమాదకరమని, ప్రతి వాహనదారుడికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. అదేవిధంగా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి వచ్చిన వలస కూలీలు మరియు స్థానిక యువకులు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఐటిడిఎ పంచాయితీ రాజ్ శాఖల సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి దిశానిర్దేశం..

- **క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే పాయం.**

**మణుగూరు.ఏప్రిల్ 2 (డి డి 9వార్త)**

గ్రామ పంచాయతీల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఐటిడిఎ మరియు పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో క్యాంపు కార్యాలయం నందు సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్ పనులు, ప్రజలకు అందుతున్న మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్యుత్ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.ప్రతి గ్రామ పంచాయతీలో ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు కావాలని, అర్హులందరికీ లబ్ధి చేకూరేలా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకత పాటిస్తూ ఎలాంటి ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పసరలో తై బజార్ వేలంపాట విజయవంతం

**గోవిందరావుపేట, మార్చి 2 (డి డి 9 వార్త )**

మండలంలోని పసర గ్రామపంచాయతీలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తై బజార్ వేలంపాట గురువారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఇంచార్జ్ ఎంపీడీవో మమత ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ భూక్యా సుమలత, ఉప సర్పంచ్ సంజన రెడ్డి సమక్షంలో నిర్వహించారు.

కూరగాయల మార్కెట్‌కు సంబంధించిన వేలంపాటలో ముద్దబోయిన రాజు రూ. 4,99,999లకు అత్యధిక ధర పలికి హక్కులు దక్కించుకున్నారు. వేలంపాట ప్రక్రియ పారదర్శకంగా కొనసాగడంతో గ్రామస్థులు సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సతీష్, సిబ్బంది కుమార్, శ్వేత, అంజుమ్, సీతయ్యతో పాటు వార్డు సభ్యులు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





# యేదెచ్ఛగజూదం... తాళ్లగూ డెం..!!

- **మూడు ముక్కలాటపై,,, ముచ్చటపడుతున్న ఎందరో**
- **ముక్కలాటకొస్తున్న మూడు రాష్టాల పెద్దలు,,,**
- **లక్షల్లో ఆట ఈ ముఠా వ్యవహారం,,,**
- **వారంతపు సంతలో పేకాట చింత,,,**
- **ఈపేకాట పాపారావులపనిప ట్టని పోలీసులు,,,**

**ఏటూరునాగకరం క్రైం డిడి 9 వార్త ఏఫ్రిల్ 02**

ములుగుజిల్లా అటుచత్తీష్ గడ్ రాష్టం సరిహ ద్దుప్రాం తమైన తాళ్ల గూడెంలో వారంతపు సంత (అంగడి) జరుగును ఇక్కడ పేకాట మూడు పూవులు ఆరు కాయలుగ నడుస్తుంది బహిరంగంగానె జూదం ఆడుతారు లక్షలుదాటి కోట్లకు చేరుదంనె సోషల్ మీడియలో వైరల్ అవుతుంది అందరికి జిల్లాలోనె కాదు మూడురాష్టాలకు సరిహద్దు ఉన్న తాళ్లగూడెం పేకాట రాష్టంలోనె సంచలనంగా మారింది,బడాబాబులె వాహనాలలో వచ్చి ఇక్కడ నిలుపుకుని ఆటలో కూర్చుని పేకాటను తనివితీర ఆడి పోతుంటారు,ఎవరు కూడా ఈపేకా టపాపారావులను ఇదేటని ప్రశ్నించడం పట్టుకోవడం దాఖలాలు ఇప్పటికు లేకపోవడం రాష్టంలోనె సంచలనంగా మారిందనె విమర్సలు వస్తున్నాయి పోలీసులు కూడచూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనె ఆర,పనలు వెలువెత్తు తున్నాయి,,ఏది ఏమైనప్పటికి తాళ్లగూడెంలో పెద్దమొత్తంలొ నడుస్తున్న పేకాటను కట్టడిచేయలోక పోవడం పై సర్వత్ర ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు,,

**బడాబాబులునిఘానేత్రాన్ని మూసినట్టేనా,,?**

తాళ్లగూడెంలో నడుస్తున్న పేకాట ఆడుతున్న శిభారాన్ని కట్టడి చేయకపోవడం ఏముటని సర్వత్ర ప్రశ్నిస్తున్నారు అంతెనా లేక నిఘానేత్రాన్ని కూడా పేకాటపాపారావులు మూసినట్లెనా? అనేది చర్యానీయంశం అయింది.బహిరంగా పేకాట ఆడుతున్న బడాబాబుల ఆటను కట్టడిచేయలేక పోతున్నారు,,జిల్లాలోనె పేకాట పెద్ద ఆటగ మారింది పెద్ద పెద్ద కార్లలొ వచ్చారంటె ఏ లెవల్‌లొ వచ్చి ఆడుతున్నారు తెలుస్తుంది మండలస్తాయి అధికారి నుంచి జిల్లా స్థాయి ఉన్నతాదికారుల దాక పట్టుకోకుండా పచ్చనోట్లతొ పేకాట బాబులు కమ్మఘుసినట్లుంది అందుకనె పాపారావులను పట్టుకోలేక పోతున్నారు చుట్టుసిట్టింగు చేసి మద్యలొ మూడు ముక్కలను ఆడుతున్నారు అందరు వారంతపు సంతకు వచ్చినవాళ్లు కూడ గుంపులు,గుంపులుగా ఉండి సినిమా చూసినట్లుగా చూస్తున్నారు,

## అంతర్గత రహదారులను సిసి రోడ్లుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం

**బోనకల్,ఏప్రిల్ 02,(డీడీ9 వార్త):**

బోనకల్ గ్రామాల్లో అపరిస్కృతంగా ఉన్న అంతర్గత రహదారులను సిసి రోడ్లుగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోటా రాంబాబు,సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో గురువారం ఎంపీ రామ్ సహాయం రఘురాం రెడ్డి నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డుకు వారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు ఎంపీ కోటా నుండి సిసి రోడ్లకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా మధిర నియోజకవర్గం అభివృద్ధి పథంలో ఉరుకులు పెట్టిస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉంటారన్నారు.అంతర్గత రహదాలతో పాటు గ్రామాలకు ఉన్న లింకు రహదాలను కూడా బీటీ రోడ్లుగా మార్చుతున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజరీ కమిటీ డైరెక్టర్ ఉమ్మినేని కృష్ణ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బంధం నాగేశ్వరరావు.మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు ఉప సర్పంచ్ అమరే సీతయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు బోయినపల్లి వెంకటేశ్వర్లు.బోయినపల్లి మురళి,బండి వెంకటేశ్వర్లు, సైదా నాయక్,కన్నీటి సురేష్,హుస్సేన్ వార్డు సభ్యులు షేక్ షాన్ పాషా నవీన్ సాధినేని రాంబాబు,గొడుగు కృష్ణ,బంధం తిరుపతి రావు,తోటపురి వెంకటేశ్వరావు, ఏసుపోగు ఎలియేలు,చిలుక శివ,ఊటుకూరు బాలకృష్ణ,రాములు ,అనుమోలు వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.



# వడగండ్ల వాన నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

- **తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా**

**గోవిందరావుపేట, ఏప్రిల్ 2 ( డి డి 9 వార్త ):**



గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు తక్షణ నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. గత సంవత్సరం (2025) ఏప్రిల్‌లో కురిసిన భారీ వడగండ్ల వానతో రైతులు తీవ్రంగా నష్టపోయారని సంఘం నాయకులు తెలిపారు.

ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ, ఎకరాకు రూ.10,000 నష్టపరిహారం ప్రకటించినప్పటికీ ఇప్పటికీ రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ.55 కోట్లు విడుదల చేయగా, ములుగు జిల్లాకు రూ.5.72 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. అయితే సంవత్సరం గడిచినా రైతులకు నష్టపరిహారం అందకపోవడం విచారకరమన్నారు. కొన్ని జిల్లాల్లో ఇప్పటికే నష్ట పరిహారం చెల్లించారని వార్తలు వస్తున్నప్పటికీ, ములుగు జిల్లాలో మాత్రం ఎందుకు ఆలస్యం జరుగుతోందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతులు ఎకరాకు రూ.30,000 పైగా పెట్టుబడి పెట్టి, పంట కోత దశలో వడగండ్ల వాన కారణంగా నష్టపోయారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను మభ్య పెట్టే చర్యలు మానుకుని, వెంటనే వారి ఖాతాల్లో నష్టపరిహారం జమ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అదేవిధంగా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఇచ్చిన హామీలపై స్పష్టత ఇవ్వాలని, విడుదల చేసిన నిధులు రైతులకు ఎందుకు చేరలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఈ ధర్నాలో రైతు సంఘం మండల అధ్యక్షులు గుండు రామస్వామి, కార్యదర్శి తీగల అదిరెడ్డి, నాయకులు సోమ మల్లారెడ్డి, పాపయ్య, సర్పంచ్ ధారావత్ రాకేష్, ఎక్స్ సర్పంచ్ లౌడియ వాగనాయక్, అలాగే రైతులు ఏనుగ యాదిరెడ్డి, తుమ్మల సుధాకర్ రెడ్డి, పాల్వాయి సాయిబాబా, గాదె మురళి, రవిచందర్, రాజిరెడ్డి, మోహన్ రెడ్డి, గుండు లెనిన్, కడారి నాగరాజు, కేతన్, సూర్యనారాయణ, లక్ష్మణ్ నాయక్, సామా చిట్టిబాబు, కాపకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజాపాలన గ్రామసభల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**అశ్వరావుపేట:ఏప్రిల్02( డిడి 9 వార్త)**

గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ సభలు ఈరోజు నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో దమ్మపేట మండలంలోని పలు గ్రామపంచాయతీలలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడం గ్రామ సభల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు

ఇటీవల ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామాల్లో ప్రజల సమస్యలను గుర్తించి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు గ్రామస్థాయిలో పారదర్శకంగా బాధ్యతగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,పంచాయతీ సర్పంచులు, వార్డ్ మెంబర్స్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ఇందిరమ్మ లబ్ధిదారులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి ప్రజలే దిశానిర్దేశం

- **ప్రజల భాగస్వామ్యంతోనే సుసంపన్నగ్రామ నిర్మాణం..**
- **99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..**




**మణుగూరు.ఏప్రిల్ 2 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలం, సమితిసింగారం గ్రామపంచాయతీలో గురువారం నాడు నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామ ప్రజలతో స్నేహపూర్వకంగా ముచ్చటిస్తూ వారి సమస్యలను నేరుగా తెలుసుకుని, ప్రభుత్వ పథకాల అమలు పరిస్థితిని సమీక్షించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. "ప్రజల భాగస్వామ్యం లేకుండా గ్రామాభివృద్ధి సాధ్యం కాదు" అని స్పష్టం చేశారు.గ్రామ ప్రజల అభిప్రాయాలే అభివృద్ధికి మార్గదర్శకాలని తెలిపారు.ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు సక్రమంగా చేరేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.గ్రామంలో తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజలకు వివరించి, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ శాఖల అధికారులు మరియు గ్రామ ప్రజలు, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషిని అభినందించారు. అలాగే గ్రామ ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలనే ఆశతో దరఖాస్తులను స్వయంగా ఎమ్మెల్యేకి అందజేసి, తమ బాధలను వినిపించారు. ఎమ్మెల్యే ప్రతి దరఖాస్తును శ్రద్ధగా స్వీకరించి, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు: ఎమ్మార్వో అద్దంకి నరేష్,ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, స్పెషల్ ఆఫీసర్ స్వర్ణ జ్యోతి లెనిన, RWS AEE అరుంధతి, అగ్రికల్చర్ ఆఫీసర్ హారిక, ఎలక్ట్రికల్ ఏఈ లారెన్స్, ICDS సూపర్వైజర్ భద్రమ్మ, విద్యాశాఖ అధికారి నరసయ్య, సూపరింటెండెంట్ గౌరీ ప్రసాద్, ఐకెపి ఏపీఎం సత్యనారాయణ, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్,టౌన్ అధ్యక్షులు శివ సైదులు, 14 టైర్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు.. రహీం పాషా, మాదాటి రాజేష్, కొలపిన్ని మానస, కృష్ణవేణి, శ్రీదేవి, మంగ తాయారు, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, మాజీ సర్పంచ్ కాటబోయిన నాగేశ్వరరావు, దొబ్బల వెంకటప్పయ్య, గణేష్, సిపిఎం నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో

# ఉపకరణాల పంపిణీ కార్యక్రమం..

- **ఎమ్మెల్యే పాయం చేతుల మీదుగా దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ..**
- **దివ్యాంగుల జీవితాలను సులభతరం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్న పాయం.**



**మణుగూరు.ఏప్రిల్ 2 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు. తెలంగాణ వికలాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం గురువారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని, అర్హులైన దివ్యాంగులకు స్కూటీలు, వీల్‌చెయర్లు, ట్రైసైకిళ్లు వంటి ఉపకరణాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. దివ్యాంగుల జీవితాన్ని సులభతరం చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ప్రతి ఒక్కరు స్వావలంబనతో జీవించేలా సహకారం అందిస్తున్నామని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం ₹28,70,000 విలువైన సహాయ ఉపకరణాలను 35 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.అలాగే కొంతమంది దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పించే దిశగా, సొంతంగా వ్యాపారం చేసుకునేందుకు ఆర్థిక సహాయ చెక్కులను కూడా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు,వారి దైనందిన జీవితంలో సౌలభ్యం కలిగించడమే ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ స్వర్ణ జ్యోతి లెనినా, ఎమ్మార్వో నరేష్,ఎంపీడీవో వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, S. గణేష్,భాగం రవి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఓబులాపురం రాజుగారి దశదిన కార్యక్రమం లో పాల్గొన్న మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు..

**మణుగూరు. ఏప్రిల్ 2 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు పట్టణం లో ఇటీవల మరణించిన రాజు కంప్యూటర్స్ అధినేత ఓబులాపురం రాజుగారి దశదిన కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు గురువారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు. ఈ కష్ట సమయంలో వారికి భగవంతుడు శక్తిని,ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఓబులాపురం రాజుగారు మణుగూరు పట్టణం లో కంప్యూటర్ సెంటర్ ను ఏర్పాటు చేసి ఎంతోమంది విద్యార్థులను కంప్యూటర్ విద్యలో తీర్చిదిద్దారని, వారి బంగారు భవిష్యత్తు కోసం బాటలు వేశారని కొనియాడారు. అలాంటి మంచి వ్యక్తి చిన్నవయసులోనే మనందరినీ విడిచి వెళ్ళిపోవడం అత్యంత బాధాకరం అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్టు ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు తోపాటు సీనియర్ నాయకులు తాళ్ళపల్లి యాదగిరి గౌడ్, ఆవుల నరసయ్య, గుర్రం సృజన్, జక్కం రంజిత్, బోయిళ్ళ రాజు, జక్కం రంజిత్,మండారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి: కడియం శ్రీహరి

**జనగామ, ఏప్రిల్ 2(డిడి 9వార్త ) బ్యూరో**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు.

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో ఆయన పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఏప్రిల్ -మే వర్కింగ్ సీజన్‌లోనే మొదటి విడత ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలని స్పష్టం చేశారు.

ఏప్రిల్ 6 నుంచి 12 వరకు గ్రామాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, లబ్ధిదారులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇప్పటికీ నిర్మాణ పనులు ప్రారంభించని వారికి వెంటనే పనులు మొదలుపెట్టాలని, లేని పక్షంలో ఇళ్లు రద్దు అవుతాయని హెచ్చరించాలని అన్నారు.

ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని, సమస్యల కారణంగా పనులు ఆగకూడదని పేర్కొన్నారు. రోజుకు రెండు గ్రామాల చొప్పున పర్యవేక్షణ చేపట్టి, మే 31లోగా మొదటి విడత ఇళ్లు పూర్తిచేయాలని గడువు నిర్దేశించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పేదల గృహ స్వప్నాన్ని సాకారం చేయడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిర్మాణాల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ, పనులను సమయానికి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమ పథకాలపై ఎగ్జిబిషన్ ద్వారా అవగాహన ప్రదర్శన

- 99 రోజుల అభివృద్ధి పనులపై సర్పంచ్,ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులను అభినందించిన అధికారులు
- పాల్గొన్న మండల స్పెషల్ ఆఫీసర్ విజయభాస్కర్ రెడ్డి, తహశీల్దార్ ఎం రమాదేవి, ఎంపిడిఓ ఆర్ రమాదేవి
- బోనకల్ గ్రామ అభివృద్ధికి పాలకవర్గం కృషి అభినందనీయం
- -వివిధ రాజకీయ పార్టీ నాయకులు
- ప్రమాదాల నివారణకు రింగ్ ఏర్పాటు చేయాలి
- ఆర్ఓబి బ్రిడ్జికి మెట్లు లేక ప్రమాదాలు... తక్షణ చర్యలు కోరిన స్థానికులు

**బోనకల్,ఏప్రిల్ 02,(డీడీ9 వార్త):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకే గ్రామ సభలను నిర్వహిస్తోందని బోనకల్ మండలం స్పెషల్ ఆఫీసర్ విజయ భాస్కర్ రెడ్డి, తాసిల్దార్ మద్దెల రమాదేవి, ఎంపీడీవో రురావత్ రమాదేవిలు అన్నారు. గురువారం మండలం లోని 22 గ్రామపంచాయతీలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై గ్రామ సభలు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల్లో జరిగిన అభివృద్ధిపై చర్చించారు. గ్రామాల్లో పలు సమస్యలను ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలందరూ ప్రభుత్వం చేపట్టి అభివృద్ధి సంక్షేమ పథకాల కార్యక్రమాలకు గ్రామ పంచాయతీ పాలకవర్గాలతో భాగస్వామ్యమై గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. గృహజ్యోతి, రైతు భరోసా, రుణమాఫీ మహాలక్ష్మి పథకం ఆహార భద్రత కార్డు పెన్షన్లు, ఇందిరా డెయిరీ, ద్వాక్రా రుణాలు ఇందిరమ్మ ఇండ్లపై సంబంధిత అధికారులు గ్రామ సభల్లో తమ నివేదికలను ప్రజలకు వినిపించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా 99 రోజుల్లో బోనకల్ గ్రామంలో గ్రామపంచాయతీ పాలకవర్గం చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రత్యేక ఫోటో ఎగ్జిబిషన్ ను మండల స్పెషల్ ఆఫీసర్ విజయ భాస్కర్ రెడ్డి, తహసిల్దార్ మద్దెల రమాదేవి, ఎంపీడీవో రురావత్ రమాదేవి లు పరిశీలించి సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ, పాలకవర్గ సభ్యులను, పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి లను ప్రత్యేకంగా అభినందించారు.





**బోనకల్ గ్రామ అభివృద్ధికి పాలకవర్గం కృషి అభినందనీయం**

బోనకల్ గ్రామ అభివృద్ధి కొరకు గ్రామపంచాయతీ పాలకవర్గం అనునిత్యం కృషి చేస్తోందని వివిధ రాజకీయ పార్టీ నాయకులు పేర్కొన్నారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనాలను అందిస్తున్నాయని వారు తెలిపారు.

ఇటీవల నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, శుభ్రత, డ్రైనేజ్ వ్యవస్థ, తాగునీరు, రహదారుల అభివృద్ధి వంటి అంశాల్లో గ్రామపంచాయతీ తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని అన్నారు. గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు పాలకవర్గం చేస్తున్న కృషి అభినందనీయమని అభిప్రాయపడ్డారు.

అలాగే, ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడంలో గ్రామ పంచాయతీ ముందుంటుందని, ఇదే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని నాయకులు సూచించారు. గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం కూడా అవసరమని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

**ప్రమాదాల నివారణకు రింగ్ ఏర్పాటు చేయాలి**

బోనకల్ మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం ఎదురుగా తరచూ వాహన రాకపోకలు ఎక్కువగా ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రమాదాలను నివారించేందుకు ఆర్ అండ్ బి (R&B) శాఖ అధికారులు తక్షణమే రోడ్డుపై రింగ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ప్రత్యేకంగా పంచాయతీ కార్యాలయం వద్ద ప్రజలు, వాహనదారులు రాకపోకలు ఎక్కువగా ఉండటం వల్ల ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, రింగ్ ఏర్పాటు చేయడం ద్వారా వాహనాల వేగాన్ని నియంత్రించి ప్రమాదాలను తగ్గించవచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలను రక్షించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆర్ఓబి బ్రిడ్జికి మెట్లు లేక ప్రమాదాలు... తక్షణ చర్యలు కోరిన స్థానికులు బోనకల్ మండల కేంద్రంలోని రైల్వే ట్రాక్‌పై ఉన్న ఆర్ఓబి (ROB) బ్రిడ్జికి మెట్లు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మెట్లు లేకపోవడం వల్ల ప్రజలు ప్రమాదకరంగా ఎక్కి దిగాల్సి వస్తోందని, ఈ కారణంగా ఇప్పటికే పలువురు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చోటుచేసుకున్నాయని వారు తెలిపారు. ప్రత్యేకంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు ఈ బ్రిడ్జిని ఉపయోగించే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా సురక్షితంగా రాకపోకలు సాగించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆర్ఓబి బ్రిడ్జికి తక్షణమే మెట్లు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. బోనకల్ గ్రామపంచాయతీ అభివృద్ధి ఎగ్జిబిషన్‌కు ప్రశంసలు బోనకల్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఏర్పాటుచేసిన అభివృద్ధి కార్యక్రమాల ఫోటో చిత్రీకరణ ఎగ్జిబిషన్‌కు అధికారులు, స్థానికులు ప్రశంసలు కురిపించారు. గ్రామంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఫోటోలు, వివరాలతో ప్రదర్శించడం ఎంతో ఉపయోగకరంగా ఉందని అభిప్రాయపడ్డారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అధికారులు పేర్కొన్నారు. అలాగే గ్రామంలో జరిగిన మార్పులను స్పష్టంగా చూపించేలా ఫోటో ప్రదర్శన ఉండడం వల్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పారదర్శక పాలనకు నిదర్శనమని, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామసభ కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ బోనకల్ గ్రామపంచాయతీ పాలకవర్గం పులిహార ప్యాకెట్లను అందజేసింది.



# పది పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి...

- పర్యటనలో పాల్గొన్న జిల్లా ఉల్లాస్ కోఆర్డినేటర్..

**ఏప్రిల్ 02 డిడి 9 వార్త**
**వెంకటాపురం.**

వెంకటాపురం మండలంలో పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. సిద్ధార్థ రెడ్డి గురువారం తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రంగరాజపురం పాఠశాలలో విద్యార్థుల అభ్యాసన, సామర్థ్యాలను పరిశీలించి మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. వంటగది మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆయన సూచించారు. మన ఊరు మన బడి పథకం కింద చేపట్టిన పాఠశాల భవనాల నిర్మాణం పై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వివరాలు తెలియజేయగా, భవనాల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ పర్యటనలో జిల్లా ఉల్లాస్ కోఆర్డినేటర్ డాక్టర్ కృష్ణ బాబు, డిసీసీఏ రాజు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# 100 కేవీఏ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం..

- ప్రజా సేవలో విద్యుత్ శాఖ చురుకుదనం..

**ఏప్రిల్ 02 డిడి 9 వార్త**
**వెంకటాపురం.**

వెంకటాపురం మండలంలో గురువారం గ్రామసభ కార్యక్రమం అనంతరం విద్యుత్ శాఖ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ టవర్ ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు చేసిన 100 కెవిఎ ట్రాన్స్ఫార్మర్ను విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణంలోని విద్యుత్ సమస్యలను తగ్గించేందుకు ఈ ట్రాన్స్ఫార్మర్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్న అసిస్టెంట్ లైన్మెన్ ఫరీద్ ను ప్రత్యేకంగా అభినందించారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్లో భాగంగా ఓవర్ లోడ్ ఉన్న ప్రాంతాల్లో అదనపు ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేస్తూ, రైతులకు మరియు ఇతర విద్యుత్ వినియోగదారులకు వివిధ స్కీములపై అవగాహన కల్పిస్తున్న




ఏడిఈ ఉమారావు సేవలను ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, సీనియర్ నాయకులు చిడం మోహన్రావు, బాలసాని వేణు, మన్యం సునీల్, అచ్చా నాగేశ్వర రావు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి సీతక్క చేతులపై అంబేడ్కర్ 135 వ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

- ఏటూరు నాగారంలో ఏప్రిల్ 14న రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడోత్సవాలు

**మంగపేట ఏప్రిల్ 02డీడీ 9 వార్త**

తెలంగాణ వాలీబాల్ క్రీడోత్సవాల బాబాసాహెబ్ జయంతి ఉత్సవాల నిర్వహణ కోసం ఏటూరు నాగారంలో నిర్వహించే బహిరంగ సభను క్రీడల యొక్క వాల్ పోస్టర్ రాష్ట్ర మంత్రి ములుగు నియోజకవర్గం ఆడబిడ్డ అయినా సీతక్క ములుగు నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఏటూరు నాగారంలో అంబేడ్కర్ 135 వ జయంతి ఉత్సవాల సందర్భంలో ఏటూరు నాగారంలో భారీ బహిరంగ సభ తో పాటుగా రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని అంబేడ్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు చిలివేరు అన్నమయ్య పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాట్లాడారు. రాష్ట్రంలో నలుమూలల ఉండబడిన వాలీబాల్ క్రీడాకారులు ఏప్రిల్ 14 రోజున మీ యొక్క టీములతో ఏటూరు నాగారంలోని వై జంక్షన్ పరిధిలోని క్రీడా మైదానంలోకి ఎంట్రీ చేసుకున్న ప్రతి టీము పూర్తిస్థాయిలో



టీములతో ఏప్రిల్ 14వ తేదీ రోజున ఏటురు నాగారం మైదానములో ఉండాలని కార్యనిర్వహణ కమిటీ పత్రిక ముఖంగా కోరుచున్నారు. ఏటూరు నాగారంలో జరగబోయే అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో అన్ని వర్గాల ప్రజలు వివిధ రాజకీయ పార్టీలలో ఉండవలసిన నాయకులు మేధావులు విద్యార్థులు పూర్తిస్థాయిలో ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అంబేడ్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు చిలివేరు అన్నమయ్య ములుగు జిల్లా కేంద్రం నుండి కోరడం జరిగింది. వివిధ జిల్లాలలో ఉండబడిన క్రీడాకారులు వారి యొక్క టీము రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఫోన్ నెంబర్ను పత్రికా ప్రకటనలో ఇవ్వడం జరుగుతున్నది.